

మంత్రి మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకుంటున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 16 ఆగష్టు 2024




విద్యుత్‌శాఖ తరపున ఉత్తమ పురస్కారాన్ని అందుకుంటున్న ఎస్ఈ

# ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

**రాయచోటి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

పంద్రాగస్టు వేడుకలను గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని పోలీసు పరేడ్ మైదానంలో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మరియు జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం జాతీయ పతాకావిష్కరణ చేసి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసగర్ నాయుడుతో కలిసి పరేడ్ మైదానాన్ని రాష్ట్రమంత్రి పరిశీలించారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రజలకు సందేశమిచ్చారు. వివిధ ప్లాటూన్ల మార్చ్‌ఫాస్ట్ నిర్వహించాయి. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రభుత్వ శాఖల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు స్టాళ్లను సందర్శించిన అనంతరం రూ.267.99 కోట్ల విలువైన ఆస్తులను రాష్ట్ర మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎస్పీ, కలెక్టర్, జేసీలు పలు శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలు మంత్రి చేతులు మీదుగా అందజేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్, డీఆర్వో సత్యనారాయణరావు, ఆర్డీవో రంగస్వామి, పట్టణానికి చెందిన ప్రముఖులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

**కడప క్రైం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ అన్నారు. నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో 78 స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, జిల్లా ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టరు, ఎస్పీలతో కలిసి శకటాల ప్రదర్శనను తిలకించి అనంతరం జిల్లా సంక్షేమ, అభివృద్ధిపై ఆయన ప్రసంగించారు. ఎందరో మహనీయులు తమ ప్రాణ త్యాగాలతో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. మహిళా సంక్షేమానికి, వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతో పాటు రైతన్నలకు తోడుగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్తున్నామన్నారు. అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేసేందుకు సీఎం సదుద్దేశంతో ఉన్నారని ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నారన్నారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో వ్యవసాయ, ఉద్యానశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పశుసంవర్ధకశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా, నగర పురపాలక సంస్థ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమాభివృద్ధిశాఖ, మహిళా రక్షణ 181, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ, విద్యాశాఖ, సమగ్ర శిక్ష, విద్యుత్తు శాఖ, ఇంతనవనరుల శాఖ, అటవీశాఖ, అగ్నిమాపక శాఖ వివిధ శాఖల ప్రగతి శకటాల ప్రదర్శనను తిలకించారు. రక్షణ శాఖ డాగ్‌షో రిస్క్యూ షో ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉత్సవాలకే ప్రత్యేక ఆకర్ధణగా జిల్లాకు సేవలదించడం జిల్లా రక్షణ శాఖకే గర్వకారణంగా చెప్పవచ్చు.



## అమరవీరుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

**ప్రొద్దుటూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

అమరవీరుల త్యాగాల యాగాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘణంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం దినోత్సవం సంధర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వేఛ్చా భారతం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి, ముక్తియార్, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, తేదేపా పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, గ్రామ వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్

**రాయచోటి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

దేశభక్తి స్ఫూర్తి క్రమశిక్షణ, అంకిత భావంతో ప్రజలకు పారదర్శకమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఉదయం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను, లక్ష్యాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను, లక్ష్యాలను స్వీకరించి దేశభక్తి స్ఫూర్తితో అదే బాటలో పయనించాలని యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్టు అధికారి వివేక్, డీఆర్వో సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, సమాచార శాఖ డీఐపీఆర్ఓ భరత్‌కుమార్‌రెడ్డి, డీపీఆర్ఓ పురుషోత్తం, సర్వేశాఖ ఏడీ జయరాజ్, టూరిజం అధికారి నాగభూషణం, కలెక్టరేట్‌లోని సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

## జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

**కడప క్రైం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు గురువారం జాతీయ పతాకావిష్కరణ చేసి జెండా వందనం చేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటకుమార్, ఆర్ఐ టైటస్, క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సవం

**జమ్మలమడుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

200 ఏళ్ల బ్రిటీష్ పాలననుంచి భారతీయుల బానిసత్వ సంకెళ్లు తెంచి బ్రిటీష్ వారి చెర నుంచి భారతదేశాన్ని కాపాడుకోవడం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలు సైతం త్యాగం చేసి భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించారని ఎన్నో పోరాటాలు చేశారని వారి త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సమని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆది అధ్యక్షతన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ గంగులయ్య, వైస్ ఛైర్మన్ సింగరయ్య, మెప్మా సీఓలు రసూలమ్మ, ఉషారాణి, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు, టీఎల్ఎఫ్ఆర్‌పీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




## అట్ హోమ్ కార్యక్రమంలో....



**రాయచోటి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక జిల్లా కలెక్టర్ బంగ్లా ప్రాంగనంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన అట్‌హోమ్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ తేనీటి విందులో జిల్లా కలెక్టర్ శ్రీధర్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జేసీ ఆదర్శ రాజేంద్రన్ , మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, డీఆర్‌వో సత్యనారాయణ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులందరూ సమన్వయంతో విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలోనే అభివృద్ధిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో అన్నమయ్య జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పని ఏయాలన్నారు.

## 78 ఏళ్ల స్వాతంత్రంలో మహిళలకు రక్షణ ఏది

**ప్రొద్దుటూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

పసి పిల్లలు మొదలుకొని ముసలి వారి వరకు మహిళలకు ఇంట బయట రక్షణ లేదని ఇందుకు నంద్యాల జిల్లాలోని ముచ్చుమర్రిలో మైనర్ బాలుర మైనర్ బాలికపై చేసిన అత్యాచారం, కలకత్తాలో మెడికల్ విధ్యార్థినిపై జరిగిన అత్యాచారాలు నిదర్శణం అని చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సర్కిల్‌లో మహిళలపై అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ స్వాతంత్ర దినోత్సవం నాడు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా పద్మ మాట్లాడుతూ కుటుంబాల్లో తండ్రి, బాబాయి, అన్న ఇలా కుటుంబ సభ్యులే బంధువులే మద్యం మత్తులో అత్యాచారాలు చేసిన సంఘటనలు కూడ ఎన్నో దేశంలో రాష్ట్రంలో ఉన్నాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77ఏళ్లు దాటినా నేటికి మహిళకు పట్టపగలే రక్షణ లేదన్నారు. ఈ పరిస్థితి మారాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే ఈ పోర్న్ వీడియోస్‌ను, మద్యపానంను నిషేధించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి, జమాతే ఇస్లాం మహిళా అధ్యక్షురాలు రెహానా, రాయలసీమ విధ్యార్థి శక్తి కన్వీనర్ వడ్ల హరిత, రాయలసీమ మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మిదేవి, రాయలసీమ విద్యావందుల వేదిక జిల్లా కన్వీనర్ మహమూద్ బాష, ఏపీ ఎన్జీవోస్ ఉమెన్స్ వింగ్ ఛైర్‌పర్సన్ జయమ్మ, జనవిజ్ఞాణ వేదిక సురేష్, భారత నాస్తిక సమాజం కన్వీనర్ జయచంద్ర, ప్రగతిశీల కార్మిక సమాఖ్యజిల్లా కన్వీనర్ శ్రీనివాసుల రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మురళీ ప్రసాద్, దళిత సమాఖ్యజిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, చైతన్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చిన్న, రచయిత జింకా సుబ్రమణ్యం, టీడీపీ యూత్ కన్వీనర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




## మండల వ్యాప్తంగా రెపరెపలాడిన జాతీయ జెండా

**చిట్వేలి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

చిట్వేలి మండల వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధాని మోదీ పిలుపుతో ప్రతి ఇంటా జాతీయ జెండా రెపరెపలాడింది. పాఠశాలలు, సచివాలయాలు, మండల పరిధిలోని అన్ని కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండా ఎగురవేసి వందనం గావించారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టి స్వాతంత్ర్య సమరయోధుల గురించి వివరించారు. ఎంపీడీవో శివరాంరెడ్డి, ఇన్‌ఛార్జి ఎమ్మార్వో సుమని, ఎస్సై సుధాకర్ తమ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పురుషోత్తంరెడ్డి, సాయివికాస్‌లో తిరుమల రెడ్డయ్య, శ్రీపద్మావతి పాఠశాలలో సురేష్‌బాబు, అక్షర పాఠశాలలో మల్లికార్జున ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. శ్రీపద్మావతి పాఠశాల విద్యార్థులు భారీ జెండాతో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు రామాంజనేయులు, కాకర్ల సుబ్బరాయుడు, ఆకేపాటి వెంకటరెడ్డి, కాకర్ల నాగార్జున, అడ్వకేట్ బాలాజీ, బాలకృష్ణ, సుధీర్‌రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ శంకర్‌రాజు, ఎన్‌సీసీ అధికారి రాజశేఖర్, పలువురు ఉపాధ్యాయులతో పాటు ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## పెట్రోలు బంక్ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ వివాదం

**బద్వేలు, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్డులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినపెట్రోలు బంక్ ప్రారంభోత్సవం గురువారం మంత్రి ఫరూక్ చేతుల మీదుగా జరగాల్సి ఉండగా ప్రోటోకాల్ వివాధంతో అర్థాంతరంగా వాయిదావేశారు. పెట్రోలు బంక్ వాయిదా వేయడంపై వైసీపీ నాయకులు మున్సిపల్ అధికారులను నిలదీశారు. కానీ ప్రోటోకాల్‌లో స్థానిక తెలుగుదేశం నాయకులకు స్థానం కల్పించలేదని వాయిదా వేయించినట్లు సమాచారం. ఎటూ చెప్పుకోలేక మున్సిపల్ అధికారులు ఇరకాటంలో పడడమే కాకుండా పెట్రోలు బంక్ ప్రారంభం వాయిదాపడింది. స్వాతంత్ర్య దినోత్సవానికి ఇన్‌చార్జి మంత్రి కడప జిల్లాకు వస్తున్న నేపథ్యంలో బద్వేలులోపెట్రోలు బంక్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన అధికారులు ప్రోటోకాల్‌లో వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీల పేర్లు మాత్రమే కరపత్రాలువేశారని, కానీ స్థానిక టీడీపీ నాయకులైన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సమన్వయకర్త రితేష్‌రెడ్డి పేరుగాని ఎక్కడా చూపకపోవడంతో ఆ పార్టీకి చెందిన నాయకులు అసంతృప్తికి గురై పెట్రోలు బంక్ ప్రారంభం వాయిదావేయాలని నిర్ణయించారు. దీంతో దిక్కుతోచని స్థితిలో వైసీపీ నాయకులకు చెప్పుకోలేక, టీడీపీ ప్రోటోకాల్ పాటించలేకరెండువర్గాల మధ్య ఉన్న కారణాలతో వాయిదా వేశారు.ఇప్పటికే నెల రోజులుగా హెచ్‌పీసీఎల్ యజమానులు పెట్రోలు, డీజల్‌ను బంక్‌లో నింపి ఎదురు చూస్తున్న నేపథ్యంలో ఇలా ఆలస్యం కావడం వలన నష్టం జరుగుతుందని మరోపక్కహెచ్‌పీసీఎల్ యజమానులు కమిషనర్‌పై ఒత్తిడితెస్తున్నారు.ఈ వివాధం మధ్య పెట్రోలు బంక్ ఎప్పుడు ప్రారంభమవుతుందని పట్టణవాసులు ఎదురుచూస్తున్నారు.

## పుట్టా ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మైదుకూరు ఆగష్టు 15, ప్రభాతవార్త :**

78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ టిడిపి కార్యాలయం, జిల్లా పరిషత్ హైస్కూల్, మునిసిపల్ కార్యాలయం, వనిపెంట హైస్కూల్ నందు జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అమర వీరుల త్యాగఫలితంగా మనకు సిద్ధించిన భారతదేశ 78వ స్వాతంత్రదినోత్సవాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటున్న వేళా భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్రాలు అందించిన జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,త్రివర్ణ పతాక రూపకర్త,మన తెలుగు బిడ్డ పింగళి వెంకయ్యలాంటి మహనీయులను, స్వాతంత్ర సమరయోదుల త్యాగాలను స్మరించుకుంటూ మునిసిపల్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ మాచునూరు చంద్ర, కమీషనర్ జబ్బార్ మీయా,పట్టణ అధ్యక్షులు దాసరి బాబు,ధనపాలజగన్,వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు

### - రూ.3.50లక్షలు విలువైన 48.600 గ్రాములు బంగారు స్వాధీనం

**కడప క్రైం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

కడప పట్టణం నెహ్రూనగర్‌లో ఓ ఇంట్లో రాత్రి పూట జరిగిన దొంగతనం కేసు చేధించినట్లు కడప డీఎస్పీ ఎన్.సుధాకర్ తెలిపారు. చిన్నచౌకు పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.తేజమూర్తి, సబ్ ఇన్‌స్పెక్టర్ రాజరాజేశ్వరరెడ్డి తన సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నేరస్తుల గురించి ప్రత్యేక నిఘాఉంచి గురువారం ఉదయం ముద్దాయిని తాడిపత్రి టు తిరుపతి బైపాస్ వద్ద చలమారెడ్డిపల్లి క్రాస్ వద్ద నిందితుడు అబ్బూర్ రమణ అలియాస్ అబ్బూరి వెంకటరమణ నాయుడును అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.3.50లక్షలు విలువైన 48.600 గ్రాములు బంగారు నగలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశిష్ట సేవలందించిన పోలీసు అధికారులకు సేవా పతకాలు

**రాజుపాళెం, ఆగస్టు 15, ప్రభాతవార్త,**

మండల పరిదిలోని పలుకార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులకు విధినిర్వహణలో ప్రతి కనభరచిన ముగ్గురు అధికారులకు అవార్డులు దక్కాయి. జాతీయఉపాధిహామి ఏపిఓ లక్ష్మీనారాయణ, వెలుగు ఏపియం జయరాజు, టెక్నికల్ అసిస్టంట్ నాగార్జున లకు కడపలో జరిగిన స్వాతంత్రదినోతవ వేడుకలలో ప్రతిభా పురస్కారం అవార్డులను గురువారం రాష్ట్ర మంత్రి ఫరూక్ చేతుల మీదుగా అందుకున్నారు. విధినిర్వహణలో లక్ష్యసాధనలో ప్రతికనభరిచిన వారికి ఈఅవార్డులను ప్రభుత్వం అందించినది. ఈఅవార్డులు అందుకున్న వారు కార్యాలయంలోని అందరి సమిష్టి కృషితో అవార్డు దక్కినదని దానికి ఎంతో గర్వంగా ఉన్నదని తెలిపారు.




## 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

నగరంలోని అరుణాచలం ఆసుపత్రిలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా అరుణాచలం ఆసుపత్రిలో అందుతున్న సేవలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అరుణాచలం ఆసుపత్రి సీఈవో జంగా కోటిరెడ్డి, కార్డియాలజిస్ట్ డా.రెడ్డప్పగారి మమతేశ్వరి, నెఫ్రాలజిస్ట్ డా.సొహెల్ మాలిక్, ఆసుపత్రిసిబ్బంది పాల్గొన్నారు.



### ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే

# స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు





**పీలేరు, ఆగస్టు 15 ప్రభాతవార్త**ః

శాంతి, స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని భావితరాలకు అందించడమే మన కర్తవ్యమని మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మమని మండల తహశీల్దారు భీమేశ్వరరావు కొనియాడారు. తహశీల్దారు కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ప్రజాస్వామ్యం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నామంటే అది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగ ఫలితమేనన్నారు. బ్రిటీషువారి నిరంకుశ పాలన నుంచి మనకు స్వేచ్ఛ వాయువులు తెచ్చేందుకు తమ జీవితాన్నే ఫణంగా పెట్టిన స్వాతంత్ర్య పోరాట యోధులను నిత్యం స్మరించుకోవాలంటూ భావితరాలకు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. మండలంలోని పోలీసు స్టేషన్, కోర్టు ప్రాంగణం, ఎంపీడీఓ కార్యాలయం, పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు పలు చోట్ల జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక కోర్టు సముదాయంలో 9వ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి పద్మ, సీనియర్ సివిల్ జడ్జి కె.రవి, పోలీసు స్టేషన్‌లో ఎస్సైలు మల్లికార్జునరెడ్డి, బాలకష్ణనాయుడు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు భీమేశ్వరరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఈఈ చంద్రశేఖర్, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సంఘ నాయకులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. వక్తలు గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను చాటారు. సాధన స్కూల్ కరెస్పాండెంట్ వినూత ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషదారణలో 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేశారు. వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి వి.మాధవి పర్యవేక్షణలో విద్యార్తులు నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారంగా నిలబడ్డారు, అనంతరం సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. శ్రీభువన విద్యాలయం విద్యార్థులు భారత సైనికులు, జాతీయ నాయకులు భరతమాత వేషదారనలతో చేసిన విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# వేంపల్లెలో రెపరెపలాడిన జాతీయ జెండా







**వేంపల్లె, ఆగస్టు 15, ప్రభాతవార్త ః**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేంపల్లెలో గురువారం జాతీయ జెండా రెపరెపలాడింది. ఇందులో భాగంగా తెదేపా కార్యాలయంలో మండల కన్వీనరు మునిరెడ్డి ఆధ్వర్యంలో తెదేపా నాయకులు తెలంగాణవలి, భాస్కర్, మస్తాన్, ఫయాజ్, ఈశ్వరయ్య, ఆదినారాయణ, వేమకుమార్, మహమ్మద్, బీజేపీ నాయకురాలు సుష్మా, తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన విధానం గురించి వివరించారు. అలాగే చైతన్య పాఠశాలలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో దివిజ సంపతి స్వాతంత్ర్య దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించి బహుమతులు ప్రదానం చేశారు. ఉషాకిరణ్ పాఠశాలలో కరస్పాండెంట్ రమణారెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. నారాయణ జూనియర్ కళాశాల, పాఠశాలల్లో కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వేంపల్లెలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి వనజాకుమారి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. స్వామి వివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, తేజ పాఠశాలలో కరస్పాండెంట్ మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరమ్మ, వికాస్ పాఠశాలలో కరస్పాండెంట్ రఫియా ఆధ్వర్యంలో ఎంపీడీవో దివిజ సంపతి జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచి శ్రీనివాసులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ సేవలు అందించిన వారికి సన్మానం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాను ఆవిష్కరించారు.

**– పులివెందుల ః** పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. ఎందరో త్యాగధనుల పోరాటాలు, ప్రాణత్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరికీ మేలు జరుగుతుందని వివరించారు.

**– వీరపునాయునిపల్లె ః** వీరపునాయునిపల్లె మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, రెవెన్యూ, మండల ప్రజాపరిషత్, పోలీసుస్టేషన్, తదితర కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

## కోర్టు భవనాలను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**పీలేరు, ఆగస్టు 15 ప్రభాతవార్త**ః



స్థానిక కోర్టు సముదాయాలను పాత కోర్టులను కాలపరిమితి అయినందువల్ల వాటి సందర్శనానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గురువారం సందర్శించారు. 11వ అదనపు జిల్లా జడ్జి బార్ అధ్యక్షులకు, ఆర్అండ్‌బి శాఖ వారితో సమావేశం నిర్వహించారు. పాత వాటికి మరమ్మతులు చేయాలా లేకుంటే ఇతర గవర్నమెంటు బిల్డింగ్స్‌లో షిఫ్టు చేయాలా, అనే దానిపై పీలేరు కోర్టు న్యాయమూర్తులకు బార్ అధ్యక్షులకు ఆర్అండ్‌బి శాఖవారికి రిపోర్టు రూపంలో ఒక వారం రోజులలో తనకు తెలియజేయాలని ప్రధాన జిల్లా జడ్జి తెలియజేశారు. రిపోర్టు ఆధారంగా హైకోర్టు వారికి తెలియజేస్తామని వివరించారు. కోర్టు నిర్మించే ఖాళీ స్థలాన్ని పరిశీలించి న్యాయమూర్తులు నివసించే బంగ్లాను సందర్శించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, సీనియర్ సివిల్‌జడ్జి కె.రవి, బార్ అధ్యక్షులు బీసీ పురుషోత్తంరెడ్డి, మెంబర్సు, న్యాయవాదులు, ఆర్అండ్‌బి శాఖ అదికారులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుందాం

**పీలేరు, ఆగస్టు 15 ప్రభాతవార్త**ః



నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం గండబోయినపల్లె హైస్కూల్ నందు ముఖ్యఅతిధిగా పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించిన రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ భారతదేశం బ్రిటీషు పాలన నుంచి ఆగస్టు 15 , 1947న స్వాతంత్ర్య సాధించింది. ఎందరో స్వాతంత్ర్య సమరయోదులు తమ ప్రాణాలు పోగొట్టుకుని రక్తాన్ని చిందించి స్వాతంత్ర్య భారతదేశ అధ్యాయాన్ని చరిత్ర పుటల్లో నిలిపారని కొనియాడారు. పాఠశాలలో పదవతరగతిలో ఫస్టు, సెకండ్, థర్డు క్లాసులో పాసైన విద్యార్థులకు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు బహుమతులు అందజేశారు. పాఠశాల అభివద్ధికి సహాయ సహకారాలు అందించిన పులి సత్యనారాయణరెడ్డికి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమరనాథరెడ్డి, సత్యనారాయణరెడ్డి, చక్రపాణి, వల్లి సాహెబ్ గంగిరెడ్డి, దొర బాబురెడ్డి, లత, ప్రేమ్‌సాగర్ రెడ్డి , లక్ష్మయ్య, రమణయ్య, యువనాయకులు పాల్గొన్నారు.

## తలపుల పీహెచ్‌సీలో ఇద్దరికి ఉత్తమ సేవా పథకాలు

**పీలేరు, ఆగస్టు 15 ప్రభాతవార్త**ః



78వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నందు జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, మాత శిశు సంక్షేమ సేవా కార్యక్రమాలను నిర్దేశించిన లక్ష్యాలు అందుకు సాధించిన వంద శాతం సాధించిన ప్రగతిని గుర్తించి అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్.కొండయ్య చేతులు మీదుగా పీహెచ్‌సీ తలపుల ప్రధాన వైద్యులు రమేష్‌రెడ్డి, ఏఎన్ఎం లక్ష్మీలకు ఉత్తమ సేవల పథకాన్ని అందుకున్నారు. తలపుల పీహెచ్‌సీలో విదులు నిర్వహిస్తున్న వివిధ స్థాయి అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మన దేశ జాతీయ జెండారూపకర్త పింగళి వెంకయ్య

**పీలేరు, ఆగస్టు 15 ప్రభాతవార్త**ః



నియోజకవర్గంలోని కలికిరిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను గురువారం మండల తహశీల్దారు మహేశ్వరిబాయి ఆవిష్కరించారు. కలికిరి క్రాసురోడ్డులోని ఈద్గా మసీదు ఆవరణంలో జమాత్ ఉలేమా ఏ హింద్ జిల్లా కార్యదర్శి ముస్తఫా హజరత్ అద్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముస్లీం మైనారిటీలతో జాతీయ గీతాన్ని ఆలపించారు. తహశీల్దారు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతాన్ని నిర్మించడానికి ప్రాణాలు దారపోసిన త్యాగమూర్తులకు కతజ్ఞతలతో స్మరించుకుంటూ మహోజ్వల చరితగల మనదేశ సమగ్రత కాపాడటం మనందరి కర్తవ్యమని తెలిపారు. పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేక గర్వకారణమని కొనియాడారు. మండల అదికారులు, అనధికారులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వేంపల్లె అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులను రేపటి తరానికి వారి యొక్క సేవలను గుర్తు చేస్తూ ఆమహానుభావులందరికి నివాళులు అర్పిద్దామంటూ కొనియాడారు. ఈక్యాక్రమంలో పలువురు మైనారిటీ నాయకులు, మసీదు ముతవల్లీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**కేవి.పల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త**ః



మండలంలోని అన్నిప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో ఎంపీడీఓ, తహశీల్దారు, పోలీసు స్టేషన్లలో మువ్వన్నెల జెండాను తహశీల్దారు క్రాంతికుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్, ఆదర్శ పాఠశాలలో ప్రదీప్, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ చెన్నకేశవులు, గురుకుల పాఠశాలలో బ్రహ్మాజీలు ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం జాతీయ నాయకుల సేవలను కొనియాడారు.

## ప్రజలలలో మంచి పేరు తెచ్చుకున్న వైద్యధికారి వినయ్ కుమార్

**బద్వేల్, ఆగస్టు15, ప్రభాతవవార్త :**



ప్రజలలలో మంచి పేరు తెచ్చుకున్న వైద్యధికారి వినయ్ కుమార్ అని పిహెచ్ సి సూపర్ వైజర్ వెంకటమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో 104 వైద్య సేవల ద్వాకా ఎంతో మందికి అనునిత్యం ప్రజలలో మమేకమై ప్రజలకు సేవ చేసే మంచి డాక్టర్ వినయ్ అన్నారు. వినయ్ కుమార్ ఎక్కడ పని చేసినా అక్కడ మంచి పేరుతెచ్చుకోవడం జరిగిందన్నారు. అనంతరం అందరికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీరాములయ్య, మహమ్మద్ ఖాసీం, సిహెచ్ఓ హర్షిత, శిరీష. మహాలక్ష్మీ, నాగమ్మ, వాణి, ఆశాలు పాల్గొన్నారు.

## మోటారు వెహికల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**బద్వేలు, ఆగస్టు 15 ప్రభాతవార్త :**



పట్టణంలోని మోటారు వెహికల్ కార్యాలయం (ఎంవీఐ)లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంవీఐ శేఖర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలువురు స్వాతంత్ర్య సమరయోధుల గురించి తెలియజేయడంతో పాటు స్వాతంత్ర్యం వచ్చేందుకు భారతీయులు ఎదుర్కొన్న కష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నరాసపురం పాఠశాల గణిత ఉపాధ్యాయులు ప్రభలవీటి వెంకటరమణయ్య, సిబ్బంది హోంగార్డు వెంకటేష్, డీబిఐ ఓబులేసు, అమ్మడ్రైవింగ్ స్కూల్ నాగరాజు, దీపక్ డ్రైవింగ్ స్కూల్ చెన్నయ్య, ఆలీడ్రైవింగ్ స్కూల్ అస్రప్ అలీ, సుమోస్టాండు ఓనర్లు, డ్రైవర్లు, ఆర్టీఐ ఏజంట్లు సుబ్బయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




**జమ్మలమడుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

వాడ వాడలా మువ్వన్నెల జెండా 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ వేల్పుల శివమ్మ, కమిషనర్ ప్రమోద్‌కుమార్, వైస్ ఛైర్మన్‌లు ముళ్ల జానీ, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ హుసేన్ పీరా, కోర్టులో జడ్జీ భార్గవి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో, జాన్స్, టీకేఆర్ జీవన జ్యోతి, బా లాజీ, విశ్వజ్యోతి, పద్మావతి, ఎస్వీ డిగ్రీ కాలేజీ, వివేకానంద జూనియర్ కళాశాలలో జెండా ఎగుర వేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, ప్రముఖ కవి యోగి వేమారెడ్డి విగ్రహా లను రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, వైసీపీ ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి, ప్రముఖులు పాల్గొని ఆవిష్కరించారు.

## బ్రహ్మంగారిమఠంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బ్రహ్మంగారిమఠం, ఆగస్టు 15 ప్రభాతవార్త :**




బ్రహ్మంగారిమఠంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తహశీల్దారు దామోదర్‌రెడ్డి తహశీల్దారు కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం సోమిరెడ్డి పల్లె సచివాలయంలో సర్పంచ్ యత్తపు సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి ప్రభాకర్‌రావ్‌లు జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ చంద్రశేఖర్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే న్ని ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలు, మరియు పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలుచోట్ల స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలే నేటి స్వాతంత్ర్య దినోత్సవం

**బద్వేలు అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :**




ఆ నాడు ఎందరో మహనీయుల త్యాగ ఫలమే నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవం అని ఎమ్మెల్యే డా॥ సుధ పేర్కొన్నారు. అనంతరం ఆమెతోపాటు మున్సిపల్ కమిషనర్ మోతి కృష్ణ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గోపాలస్వామి, సాయిక్రిష్ణ చేతుల మీదుగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతం త్ర్య సమరయోధులత్యాగాల గురించి ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

మార్కెట్‌యార్డు ఆవరణలో: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సెక్రటరీ మేడా మురళి చేతుల మీదుగా జెండాను ఎగురవేశారు. అలాగే నిరాశ్రయుల వసతిగృహం ఆవరణంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మార్కెట్‌యార్డు సెక్రటరీ మేడా మురళి, ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పలువురు వృద్దులకు అల్పాహారం అందించారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**సంబేపల్లె, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాల యాలు, పాఠశాలల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వం దనం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నగరంలోని కేఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.వై.జ్యోతి, జాయింట్ డీన్ విజ్ఞాన్ యూనివర్శిటీ (గుంటూరు) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్నింటా రాణిస్తున్నారని స్వాతంత్ర్య పోరాటంలో 30 శాతం మహిళలు అసువులు బాశారని వారిని స్మరించుకున్నారు. మేనేజింగ్ డైరెక్టర్ డా.కె.చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపల్ డా.ఎం.వి.రత్నమ్మలు ప్రసంగించారు. అంతకు ముందు జరిగిన మార్చ్‌ఫాస్ట్ అందరి మన్ననలు పొందింది. ఆ తరువాత పాలిటెక్నిక్ విద్యార్థులు చేసిన పిరమిడ్ విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర, శాఖల విభాగాధిపతులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రెప రెప లాడిన త్రివర్ణ పతాకం



**నందలూరు,ఆగస్టు 15,ప్రభాతవార్త:**

నందలూరు మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సౌభాగ్యం ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు తుమ్మల భావన నాయనపల్లి అనుదీప్ చేతులు మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నాయనపల్లి అనుదీప్ మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దానోత్సవ శుభాకాంక్షలు తెలలియజేస్తూ ఎంతోమంది మహనీయుల త్యాగఫలమే నేడు మనము అనుభవిస్తున్న స్వతంత్రం అని అన్నారు. ఉపాధ్యక్షురాలు తుమ్మల భావన మాట్లాడుతూ నేడు మనము దేశంలో ఇంత సంతోషంగా ఉన్నామంటే నాడు మహనీయుల త్యాగఫలమేనని అందుకు వారికి మనము జన్మజన్మల రుణపడి ఉండాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు పి కరిముల్లా ఖాన్, ఎంపీటీసీలు సుభాన్ సోమిశెట్టి ప్రభాకర్, ఎంపీడీవో సిబ్బంది నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవం

**రామాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం గురువారం ఘనంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటరమణ, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి, ధనలక్ష్మి, ఆంజనేయులు, రామాంజనేయులు, టీడీపీ నాయకులు బాలిశెట్టి చంద్రమౌళి, రేఖం నారాయణ, ఆంజనేయులు, శివయ్య, రాజా, ఎంఎల్ ఆంజనేయులు, శివయ్య, రాజా, వెంకట రామిరెడ్డి, తిమ్మారెడ్డి, చిట్టి రెడ్డయ్య, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కడప కార్పొరేషన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

ఏపీ ఖురేషి కమిటీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏపీ ఖురేషి కమిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.ఆరీఫుల్లా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం కార్పొరేషన్ హైస్కూలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆరీఫుల్లా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహాదేవ అప్పాజీ, విశ్రాంతి హెడ్మాస్టర్ నాగలింగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోహియా నగర్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కడప కార్పొరేషన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

కడప మండలం ఎంపీపీ స్.లోహియానగర్ పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేడా బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ లీలావతి, వైస్ ఛైర్మన్ ఆంజనేయులు జెండా ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు స్వాతంత్ర్యం సిద్ధించడానికి ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాల ఫలితమేనని వివరించారు. ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, ఉపాధ్యాయులు హైమావతి, ఉపాధ్యాయుడు కె.చింతల రాయుడు, స్కూలు ఆయా గుర్రాల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వీరుల ప్రాణ త్యాగమే భారతావని స్వాతంత్ర్యం

**కడప కార్పొరేషన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం కడప జిల్లా ప్రచారక్ మహేష్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కడప ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగ ఫలితమే భారతావనికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీనివాసులు, శ్రీరామ్‌కుమార్, సతీష్, సురేంద్రనాథ్, ఓబులేసు, మురళీమోహన్‌రెడ్డి, కిశోర్, నరసింహా, హరీష్, గురునాథ్, రమణారెడ్డి, డా.ఈశ్వర్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పులివెందుల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త ః**




పులివెందులలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పట్టణకన్వీనరు హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ చిన్నప్ప, నూర్‌బాషా కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఒతూరు రసూల్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, జేసీఎస్ ఇన్‌ఛార్జిలు కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు నాయకులు, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, సంపత్, రాజేష్, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, మహిళా కౌన్సిలర్లు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

**– తొండూరు ః** తొండూరు మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్సై పెద్ద ఓబన్న, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మురళీధర్ రావు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

## టీడీపీతోనే విద్యారంగం బలోపేతం

**వేంపల్లె, ఆగస్టు 15, ప్రభాతవార్త ః**

టీడీపీతోనే రాష్ట్రంలో విద్యారంగం బలోపేతం అ వుతుందని వేంపల్లె మండల టీడీపీ ఇన్‌ఛార్జి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలోని నారాయణ కాలే జి, పాఠశాలల్లో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నారాయణరెడ్డి సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని రఘునాథరెడ్డికి అందించారు. అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసిన 20సూత్రాల అమలు కమిటి మాజీ ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే నారాయణ పాఠశాల దినదినాభివృద్ధి చెందిన విషయమై ఆయన హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలతో పాటు జూనియర్ కాలేజి కూడా మంచి విద్యను అందించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎందరో దేశభక్తుల త్యాగఫలం

**రాజుపాళెం, ఆగస్టు15, ప్రభాతవార్త.**



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయంలో మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు, పోలీసు స్టేషన్‌లో యస్ఐ వెంకటరమణ, కరెంట్ కార్యలయంలో ఏఇ వేణుగోపాల్‌లు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వెలవలి నారాయణరెడ్డి మాట్లాడుతూ మనం నేడు దేశంలోస్వాతంత్రఫలాలు అనుభవిస్తూన్నామంటే మనదేశభక్తులు ఎందరో వారి జీవితాలు త్యాగంచేసి దేశం కోసం పోరాడారని వారిని పేరు పేరున కొనియాడారు. తాసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో నేడు మనంస్వేచ్చా స్వాతంత్రను అనుభవిస్తూన్నామంటే దేశభక్తుల త్యాగం ఉన్నదని వారిని మనం అందరం మరువరాదని, వారుకోరుకున్న విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని తెలిపారు. గ్రామగ్రామాన పాఠశాలలో. ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలను పంచుకొని స్వాతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఎందరో త్యాగమూర్తుల ఫలితమే

# నేడు స్వేచ్ఛా స్వాతంత్ర్యం పొందుతున్నాం






**వీరబల్లి,ఆగష్టు15,ప్రభాతవవార్త :**
ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం అని మండల టిడిపి అధ్యక్షుడు చమర్తి భానుగోపాల్ రాజు అన్నారు. గురువారం ఆయన మండలంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యలయంలో స్వాతంత్ర్య దినోత్సవేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కష్ట పలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంమలో తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయంలో...** ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాధ రెడ్డి ఎంపీడీఓ మల్లీశ్వరి కలసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. అదే విధంగా తాహశీల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాల్లో, మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విధ్యార్థినీ విధ్యార్థులకు బహుమతులు అందించారు.

## అత్యంత ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిన్నమండెం, ఆగస్టు 15, ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు ప్రజలు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో డిటి శ్రీధర్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సుధామాధురి, ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ శివా నాయక్, పోలీసు స్టేషన్‌లో ఎఎస్ఐ నాయక్, ఆయా కార్యాలయాలు, మండలంలోని అన్ని పాఠశాలలు, సచివాలయాల్లో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది త్రివర్ణ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. అలాగే పారిశుధ్య కార్మికులను ఎంపిడిఓ దివ్య సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**చిన్నమండెం, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
మండలంలోని రాయచోటి – మదనపల్లె ప్రధాన రహదారిలో తూర్పుపల్లె క్రాస్ దగ్గర గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో రోడ్డు ప్రమాదంలో కదిరివాండ్లపల్లె పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు రెడ్డి ప్రసాద్ (41) అక్కడికక్కడే మృతి చెందగా, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలలోకి వెళ్లితే. కదిరివాండ్లపల్లె నందు పని చేస్తున్న ఉపాధ్యాయులు రెడ్డిప్రసాద్ చాకిబండ గ్రామం కురవపల్లె చెందినవారు. ఈయన రాయచోటిలో నివాసం ఉంటూ పాఠశాలకు వచ్చి వెళ్లేవారు. ఈ క్రమంలో రెడ్డిప్రసాద్ ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడానికి కావాల్సిన జెండాలు, మిఠాయిలు తీసుకొని పాఠశాలకు వస్తుండగా అదే సమయంలో మదనపల్లె వైపు నుండి వచ్చిన రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు కూలీలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం రెడ్డిప్రసాద్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో రెడ్డిప్రసాద్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరియు పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒకరు మరణించగా, మిగిలిన ఇరువురు స్వల్ప గాయపడ్డారు. రెడ్డిప్రసాద్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతితో గ్రామంలో, విద్యాశాఖలో విషాధఛాయలు అలుముకున్నాయి. సహచర ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ మేరకు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు తెలిపారు.

## అమరవీరుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర్యం

**పెద్దమండ్యం ఆగస్టు 15 ప్రభాతవార్త**



ఎందరోమహానుభావులు భరత స్వాతంత్ర్యం కోసం అరవీరులై ప్రాణాలను త్యాగంచేసి దేశచరిత్ర పుటల్లో నిలిచారు. సర్దార్‌వల్లబాయ్ పటేల్, తాంతియాతోపే. మహాత్మాగాంధీ, నేహ్రూ, ఝాన్సీలక్ష్మీబాయి, శివాజి, కట్టబ్రహ్మనలు ఎందరో స్వరాజ్యం కోసం పాటుపడి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టారు. అందుకేమనం స్వేచ్ఛగా తిరు గుతూ ఉన్నామని వారి అడుగు జాడల్లోనడవాలని ఎంపిపి పూర్ణచంద్రిక పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలలు, పోలీస్‌స్టేషన్, రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ సయ్యద్ అహ మ్మద్, సచివాలయాల్లో కార్యదర్శులు, సర్పంచులు 78వస్వాతంత్ర దినోత్సవ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాలను ఆలపించి స్మరించుకున్నారు. కెఎన్ఆర్ విద్యార్థులు అమరవీరుల వేషధారణ, సాం స్కృతిక కార్యక్రమాలు ప్రజనుఆకట్టుకున్నాయి. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మం డలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఛైర్మన్ బంరెడ్డి రాజేశ్వరరెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలు చేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి, వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పుత్తా

**కమలాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నగరంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలతో పాటు మండల నగర పంచాయతీ కార్యాలయం పార్టీ కార్యాలయంలో కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మహనీయుల త్యాగ ఫలితమే 78వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా బాధ్యతలు నిర్వహించాలని తెలిపారు.

## విద్యనభ్యసించిన పాఠశాల రుణం తీర్చుకుందాం

**గాలివీడు, ఆగస్టు 15(ప్రభాతవార్త):**



విద్యనభ్యసించిన పాఠశాల రుణం తీర్చుకునేందుకు ఆయా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన దిశగా నడుం బిగించాలని పూర్వపు విద్యార్థులు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గుండ్లచెరువు గ్రామంలో లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో సూర్య ఈవెంట్స్ వారి సౌజన్యంతో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎంపీయూపీ స్కూల్, అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమాప్రభాకర్, రాష్ట్ర వాల్మీకి యూత్ ప్రెసిడెంట్ బండి వెంకటసాయి పరశురాం, సూర్య ఈవెంట్స్ అధినేత సూర్యప్రకాష్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**తంబళ్లపల్లె, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



మండలంలో గురువారంస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం కోర్టులో మెజిస్ట్రేట్ ఉమర్ ఫరూక్, తహసీల్దారు హరికుమార్, మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య, ఎంపీపీ అనసూయ, మోడల్ స్కూలులో ఛైర్మన్ వాణిశ్రీ, హైస్కూల్లో ఛైర్మన్ శివ, ఎంఆర్‌సీలో ఎంఈవో త్యాగరాజు ఐటీఐలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజులు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని ప్రిన్సిపల్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు






**గాలివీడు, ఆగస్టు 15(ప్రభాతవార్త):**
నేటి బాలలే రేపటి పౌరులని మండల విద్యాశాఖాధికారి పిల్లి నాగరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక రవిచంద్ర సీబీఎస్ఈ పాఠశాలలో స్వాతంత్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం సైజుథామస్, శింటోఇమ్మానియుల్, ప్రిన్సిపల్ లిజాజాయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎందరో వీరుల త్యాగఫలమే మనము అనుభవిస్తున్న నేటి ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు అని తహసీల్దార్ భాగ్యలత అన్నారు. గురువారం మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ రామకృష్ణ, గ్రామ సచివాలయంలో వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, సర్ప ంచ్ లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అంతేగాక పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో సిబ్బంది మువ్వన్నెల జెండాలను రెపరెపలాడించారు.

## కలికిరిలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**కలికిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
కలికిరి మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యలయాలల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గంగయ్య, తహసీల్దార్ మహేశ్వరిభాయి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్య అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివవాళులు అర్పించారు. కలికిరి పీఎస్‌లో సీఐ రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ ముజీబర్ రెహమాన్ ఆధ్వర్యంలో, కలికిరి పంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ ఎల్లప్ప ఆధ్వర్యంలో, ఈవో గురుమోహన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కలికిరి పంచాయతీ సర్పంచ్ తనయుడు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ జాతీయ జెండా ఎగురవేసి మహాత్మగాంధీ, బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు నివాళి అర్పించారు. టీడీపీ సీనియర్ నాయకులు చల్లయ్య, ఒంబాల రెడ్డయ్య, నరసింహులు, వార్డుమెంబరు శంకరయ్య, వెంకటపతి మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపసర్పంచ్ నాగమునెమ్మ, టీడీపీ యువ కార్యకర్తలు సుధాకర్, వెంకటరమణ, గంగాధర్, ఎ.కిరణ్, ఎం.గణేష్, గురుప్రసాద్, సురేష్‌కుమార్, మణిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అన్ని పంచాయతీ కార్యాలయాల్లో స్థానిక సర్పంచ్‌ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

### ఉత్తమ సేవా అవార్డులకు మారుపేరు డా.అపర్ణ

కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డా.అపర్ణ 8 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ లావాదేవీలు, మొక్కల పెంపకం, రక్తదాన శిబిరాలు, బాల్య వివాహాలు అరికట్టడం ఇలా పలు అంశాలపై నిత్యం ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఆమె సేవలను అన్నమయ్య జిల్లా పెరేడ్ మైదానంలో రవాణాశాఖామంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అలాగే కలికిరి పీఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మదన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మదన్‌మోహన్‌రెడ్డి హెడ్ కానిస్టేబుల్‌గా తన విధి నిర్వహణలో చురుగ్గా వ్యవహరిస్తూ సమస్యలపై వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారంలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. గురువారం మదన్‌మోహన్‌రెడ్డి జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. దీంతో ఆయన్ను పలువురు అభినందించారు.

## ఆర్టీసి డిపో మేనేజర్‌కు మంత్రిచే ప్రశంసాపత్రం

**మదనపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డికి రాష్ట్ర రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రసంశాపత్రాన్ని అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లాలోనే ఉత్తమ డిపో మేనేజర్‌గా వెంకటరమణారెడ్డికి ప్రసంశాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసి డిపో మేనేజర్‌ను పలువురు అభినందించారు.

## మంత్రిచే ప్రసంశాపత్రం







**మదనపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
గ్రామజ్యోతి సొసైటి డైరెక్టర్ సుభద్రకు రాష్ట్ర రవాణాశాఖామంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రసంశాపత్రాన్ని అందజేశారు. గ్రామజ్యోతి సొసైటిలో చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఉత్తమ ప్రశంసాపత్రాన్ని మంత్రి ద్వారా అందజేశారు. స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా రాయచోటిలో జరిగిన వేడుకల్లో ఆమెకు మంత్రి ప్రసంశాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువరు అభినందించారు.

**మదనపల్లెక్రైం, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
మదనపల్లెలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో సేవలు అందించినందుకుగానూ రాష్ట్ర రవాణాశాఖా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రసంశాపత్రాన్ని అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చంద్రశేఖర్‌కు ప్రసంశాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

**నిమ్మనపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
రాష్ట్ర రవాణా క్రీడలశాఖామంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి చేతలు మీదుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రమైన రాయచోటిలో రామ్‌ప్రసాద్‌రెడ్డిచే నిమ్మనపల్లె ఎస్ఐ లోకేశ్వర్‌రెడ్డికి గురువారం ప్రసంశాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మనపల్లె పోలీస్ సిబ్బంది ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## నిమ్మనపల్లెలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**నిమ్మనపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త :**



నిమ్మనపల్లె మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం జరుపుకొన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నరసింహులు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, పోలీస్‌స్టేషన్‌లో శివరామక్రిష్ణయ్య(హెడ్‌కానిస్టేబుల్), మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ శర్మ, పశువైద్యశాలలో డాక్టర్ సురేష్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మురళీమోహన్, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పాపులమ్మ, మల్లప్పలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ కావించారు.

## పురవీధుల్లో విద్యార్థులు ర్యాలీ

**కురబలకోట, ఆగస్టు 15 ప్రభాతవార్త :**



పంద్రాగస్టును పురష్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పురవీధుల్లో విద్యార్థులు ప్లకార్డులను పట్టుకొని స్వాతంత్ర్య దినోత్సవ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హరినారాయణ, ఎంఈఓ ద్వారకనాథ్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంగళ్ళుగ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, కురబలకోటలో సర్పంచ్ సుజాత, ముదివేడు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ గజేంద్ర, కనసానివారిపల్లెలో సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, తెట్టులో మనోహర్‌రెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. మిఠాయిలను పంపిణీ చేశారు.

## మదనపల్లె టూ టౌన్ సిఐగా రామచంద్ర

**మదనపల్లెక్రైం, ఆగస్టు 11 ప్రభాతవార్త :**
మదనపల్లె రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు నూతన సిఐగా రామచంద్ర గురువారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి, మదనపల్లె డిఎస్‌పిల ఆదేశాల మేరకు పట్టణంలో శాంతిభద్రల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకొంటానన్నారు.

## గాంధీజి కన్న కలల సాకారానికి కృషి

**కురబలకోట, ఆగస్టు 15 ప్రభాతవార్త :**



గాంధీజి కన్న కలల సాకారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తంబళ్లపల్లె నియోజకవర్గ నాయకుడు దాసరిపల్లె జయచంద్రారడెడ్డి అన్నారు. గురువారం పంద్రాగస్టును పురష్కరించుకొని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో జాతీయ జెండాను ఆయన జడ్పిటిసి బైసానిజ్యోతిలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నియోజకవర్గ కోకన్వీనర్ సీడ్ మల్లి, వైజి సురేంద్ర, జంగా ఎల్లారెడ్డి, రాఘువరెడ్డి, సురేంద్ర, ఎంపిడిఓ హరినారాయణ, ఏపిఓ వెంకటేష్, అబ్దుల్‌సుకూర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జపాన్ విద్యార్థులు

**కురబలకోట, ఆగస్టు 15 ప్రభాతవార్త :**



మిట్స్ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జపాన్ యూనివర్శిటి విద్యార్థులు పాల్గొన్నారు. గురువారం మిట్స్ కళాశాలలో పంద్రాగస్టు సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో నూతన టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రపంచ స్థాయిలో రెండుయాప్‌లు ప్రభంజనం సృష్టించాయని తెలిపారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ అకాడమి అధ్యక్షులు నాదేండ్ల ద్వారకనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగ 78వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు

**మైదుకూరు ఆగష్టు 15, ప్రభాతవార్త :**




78వ స్వాతంత్రదినోత్సవ సంబరాలు మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలొ ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ నారాయణరెడ్డి జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన తమ సందేశాన్ని పిల్లలకు అందించారు. ఎందరో వీరులు స్వాతంత్ర ఉద్యమంలొ తమ ప్రాణ దన నష్టాలను ఎదుర్కొని దేశానికి స్వాతంత్రం తీసుకు రావడంలొ కృషి చేశారని, ప్రపంచ దేశాలలొ భారతదేశం అగ్రగామిగా అనేక సంస్థల యొక్క సీఈవొలు భారతీయులుగా ఉండటం మనదేశ గర్వకారణం అని తమ విద్యార్థులు కూడా ఉన్నత స్థితిలొ ఎదగాలని కోరారు. హిస్టరీ అధ్యాపకులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర స్వాతంత్ర ఉద్యమంలొ సైరా నరసింహారెడ్డి, కడప కోటిరెడ్డి లాంటి ఎంతో మంది తెలుగు వారు చేసిన కృషిని కొనియాడారు. ఆంగ్ల అధ్యాపకులు రాధారాంమాట్లాడుతూ స్వాతంత్ర సంఘంలొ అతివాదులు, మితివాదులు ఎలా తమ ప్రాణత్యాగాలను అర్పించారు.గాంధీ మహత్ముని యెక్క అడుగు జాడలలొ నడిచిన భారతదేశం ప్రపంచదేశాలలొ గొప్పదని భరతమాత ఖ్యాతిని నలుదిశల వ్యాపింప జేయాలని విద్యార్థులను కొరారు. అనంతరం కళాశాలలొ నిర్వహించిన క్విజ్,పెయింట్ కాంపిటేషన్,క్రికెట్,కబాడి, కోకో, మ్యూజికల్ చైర్‌ల వంటి అనేక క్రీడలలొ పాల్గొన్నటువంటి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలొ అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

## చక్రాయపేటలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి




**చక్రాయపేట,ఆగుష్టు 15,ప్రభాతవార్త:**
మండలంలోని ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాల పోలీస్ ప్రభుత్వ పాఠశాల నందు నాగల గొట్టపల్లి లైబ్రరీ నందు గురువారం 78వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుపుకున్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**మైదుకూరు రూరల్,ఆగష్టు 15,ప్రభాతవార్త:**
మైదుకూరు మండల జీ.వి సత్రం శివ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాల విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణతో జాతీయ జెండాలను చేతబట్టి సత్రం పురవీధుల నందు ర్యాలీ నిర్వహిచండం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మకాయల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణ, మాన త్యాగం మరియు ఆత్మార్పణ వల్లనే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని,మన దేశంలో ఎన్నో మతాలు, కులాలు ఉన్నపట్టికీ అందరూ సమానంగా స్వేచ్ఛ వాయువులు పీలుచుకుంటున్నారంటే అది భారతదేశ గొప్పతనం అని అన్నారు. అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస మరియు ఉపన్యాస పోటీలు నందు పాల్గొన్న విద్యార్థులందరికీ పాఠశాల ఛైర్మన్ తిరుమలయ్య, కరస్పాండెంట్ ఆంజనేయులు ముఖ్య అతిథి అయినటువంటి నిమ్మకాయల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సమితి అధ్యక్షుడు శివ శంకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివారెడ్డి, ఉపాధ్యాయలు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంట నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కెవికె అధిపతి డాక్టర్ ఎం బాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు మన ఈ స్వేచ్ఛ వాతావరణానికి ఎందరో స్వాతంత్ర సమర యోధులు కృషి ఫలితమేనని వివరించారు. అందరూ దేశం పట్ల బాధ్యతయంతమైన అంకితభావంతో పనిచేయాలని తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్ శ్రీ విద్యాని, డాక్టర్ బి ఎస్ కాంతి శ్రీలతో పాటు పలువురు అభ్యుదయ రైతులు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని కార్యక్రమాన్ని జనగణమన గీతాలపనతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## చెవిటి, మూగ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు

**కలికిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



చెవిటి, మూగ సంఘం అధ్యక్షులు జయచంద్ర ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలికిరి క్రాస్ 4 రోడ్ల కూడలిలోని జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటరాజు, ఎ.జయచంద్ర, చెవిటి మూగ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర సేవకు ప్రతిఫలమే శంకర్‌కు ఉత్తమ అవార్డు

**తంబళ్లపల్లె, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్తు శాఖ లో లైన్‌మెన్ శంకర్ నిరంతర సేవా ప్రతిఫలమే ఉత్తమ లైన్‌మెన్ అవార్డు దక్కినట్లు లైన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌తో పాటు విద్యుత్తు సిబ్బంది ప్రశంసల జల్లు కురిపించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా సర్కిల్ పరిధిలో శంకర్ అవార్డు సాధించడం మండలానికి ఆదర్శమని భవిష్యత్తులో ఆయన మరిన్ని అవార్డులు సాధించి విద్యుత్తు శాఖకు వన్నె తేవాలని 327 యూనియన్ సభ్యులు, తంబళ్లపల్లి మండలం ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు కొనియాడారు.

### ఇంటిపేరు మార్పు

సమసేని(పాత ఇంటిపేరు) సాయి ప్రణీత్‌కుమార్‌రెడ్డి, తండ్రి ఎస్.సుధాకర్‌రెడ్డి, అడ్రస్. బి.రెడ్డివారిపల్లె తిమ్మసముద్రం, టి.సుండుపల్లె (మం) అన్నమయ్య (జిల్లా) ఏపి., ప్రస్తుత ఇంటిపేరు (సర్నేమ్) సామిసేని సాయి ప్రణీత్‌కుమార్ రెడ్డిగా మార్చబడింది. గమనించగలరు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మదనపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త :



పట్టణంలో మంగళవారం 78వ నస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వాడవాడ మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డిలు జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమరయోధుల పుణ్యఫలమే స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, వైస్ చైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్లు పాల్గొన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ జాతీయజెండాను ఎగురవేసి వందన సమర్పన చేసి గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి కొండయ్యానాయుడు, జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఖాజాబి జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అమ్మచెరువుమిట్ట సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. జ్ఞానాంబిక కళాశాలలో కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులర్పించారు. విజయభారతి స్కూల్‌లో కరస్పాండెంట్ సేతు జెండాను ఎగురవేశారు. కురవంక సచివాలయంలో సర్పంచ్ పసుపులేటి చలపతి జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. సత్సంగ్‌స్కూల్‌లో జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వజన బోధనా వైద్యశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ ఎంఎస్.రాజు, మెడికల్‌కళాశాల ప్రిన్సిపాల్ జమున, ఆర్ఎంఒ ప్రసాద్‌రాజు, డాక్టర్ పద్మాంజలి, డిప్యూటి సూపరిండెంట్ విష్ణువర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎందరో వీరుల త్యాగఫలితమే మన స్వాతంత్ర్యం





బద్వేల్, ఆగష్టు15, ప్రభాతవవార్త :

ఎందరో వీరుల త్యానఫలితమే మనం నేడు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం అని నారాయణ పాఠశాలల ఏజీయం నజీర్ అహ్మద్ అన్నారు. గురువారా ఆయన మండల కేంద్రంలోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య వేడుకల కు ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా పాఠశాలలో విధ్యార్థులు స్వాతంత్ర్య సమర యోదుల వేషదారణతో ముస్తాబయి అందరినీ అలరించారు. అలాగే విధ్యార్థులు దేశభక్తి మరియు జానపధ గేయాలకు నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. మెదటగా పాఠశాల సిబ్బంది విధ్యార్థులు కలసి ఏజీయం నజీర్ అహ్మద్ ను సాగర స్వాగతం పలికారు ఈ సందర్బంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగపలితమే మనం నేడు అనుభవిస్తున్నాం అన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున వారిని స్మరించుకోవడం మన కర్తవ్యం అన్నారు. స్వాతంత్ర్య సమర యోదుల త్యాగపలితాన్ని విద్యార్థులకు వివరించారు. దేశము యెక్క భవిష్యత్తును విధ్య ద్వారా అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను చక్కగా వివరించారు. అనంతరం విధ్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషోర్, అద్యాపకులు పాల్గొన్నారు.

**కొంగలవీడు ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు**



మండలంలోని కొంగలవీడు ప్రాథమిక పాఠశాలలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ బక్కయ్య జెండాను ఎగరేసి జెండా వందనం చేశారు. అనంతరం ప్రధానోపనాధ్యాయురాలు నాగజ్యోతి సహోపాధ్యాయులు హరిప్రియ, కోఆప్షన్ సభ్యుడు ఎ శ్రీనివాసులు రెడ్డి విధ్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

## జాతి నిర్మాతలను ఆదర్శంగా తీసుకోవాలి

బద్వేలుఅర్బన్, ఆగష్టు15 ప్రభాతవార్త :



విద్యార్థులు జాతి నిర్మాతలను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యాకమిటి చైర్మన్ రాజేశ్వరితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విజయమ్మమాట్లాడుతూ బ్రిటీష్ ముష్కరుల కబంధహాస్తాల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి ఎంతోమంది జాతీయనాయకులు వారి ప్రాణాలు సైతం పణంగా పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య, స్టాఫ్ సెక్రెటరీ మాదన విజయ్‌కుమార్, విద్యాకమిటి వైస్ చైర్మన్ పెంచలమ్మ, ఉపాధ్యాయులు టి.వి.సుబ్బారావు, సుబ్బరాయుడు , వరలక్ష్మి, గౌస్‌బాషా, రామ్మోహన్‌గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్వన్నెల జెండా ఎగరేసి జెండా వందనం

సుండుపల్లె, ఆగస్టు 15, ప్రభాతవార్త:

తెదేపా కార్యాలయంలో గురువారం రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జి బాలసుబ్రమణ్యం పార్టీ కార్యాలయం ఎంపీడీవో ఆఫీసు బస్టాండు ఆవరణలో జెండా ఎగురవేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులను స్మరించుకున్నారు. మండలంలోని పలు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వవేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్ప, టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి సుకుమార్ నాయుడు, మాజీ ఎంపీటీసీ మోహన్‌బాబు నాయుడు, శివరాం నాయుడు, తిరుమలరెడ్డి, శివారెడ్డి, సురేష్‌నాయుడు, మాలపాటి వెంకటేశ్వర నాయుడు, నాగ సుబ్బయ్య, టీడీపీ పాలయకరి రాష్ట్ర కార్యదర్శి శివప్రసాద్ నాయుడు అలియాస్ గుట్టబాబు, దామోదర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏఎన్ఎంగా పుష్పలత

లక్కిరెడ్డిపల్లె, ఆగష్టు 15, ప్రభాతవార్త:



78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాయచోటి కలెక్టర్ కార్యాలయం ముందు ఉత్తమ ఏఎన్ఎం గా పుష్పలత డిఎం అండ్ హెచ్ ఓ కొండయ్య అసిస్టెంట్ డిఎం హెచ్ ఓ శైలజ డిపిఎంఓ రియాజ్ బేగ్ చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా పుష్పలత లక్కిరెడ్డిపల్లె మండలంలోని తన విధుల్లో అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలకు మంచి సేవలు అందించారని రాష్ట్ర ఆరోగ్య శాఖ తరుపున పుష్పలతకు మెమెంటో ప్రశంసా పత్రాన్ని అందజేశారు లక్కిరెడ్డిపల్లె దేవలంపల్లి కోనవపేట ప్రాథమికారోగ్య సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సీపీఐ,సీపీఎం, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పోరుమామిళ్ల, ఆగస్టు 15 ప్రభాతవార్త :

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కామ్రేడ్ తిరుపతిరెడ్డి కాలనీలోఆర్టీసీ బస్టాండు, ఆటోస్టాండ్ వద సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీల సంయుక్తఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలుపంచిపెట్టారు. సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ,పట్టణ సహాయ కార్యదర్శి కేశవలు మాట్లాడుతూ పేదవాడికి కూడు, గూడు, గుడ్డ సమానంగా ప్రభుత్వాలు అందించినపుడే మనకు నిజమైన స్వాతంత్ర్యమన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీమండల కార్యదర్శి బాషా, రమేష్ సునీల్, హసన్‌వల్లి, చాంద్‌బాష, విశ్వాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మాజీసైనికుల కార్యాలయ ఆవరణంలో:** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం పోరుమామిల్లలోని మాజీ సైనికుల కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మేజర్ డాక్టర్ కార్తీక్ స్వాతంత్ర్యం సమకాలీన పరిస్థితులను గురించి పేర్కొఆన్నారు.ఈ కార్యక్రమంలో కెప్టెన్ రాముడు, బి.కోడూరు, కాశినాయన మాజీ సైనికులు,వీర నారీమణులు హాజరు కాగా మాజీ సైనిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెప్టెన్ ఎస్ఎస్ రాముడు పాల్గొనిమహనీయుల త్యాగాలకు జోహార్లు అర్పించారు



## రత్నం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బద్వేలు అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :



పట్టణంలోని మహబూబ్ నగర్‌లో ఉండే రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మోతికృష్ణ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించి దేశానికి గొప్ప సేవ చేసే విధంగా విద్యార్థులు పయనించాలన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలాలు నేటి స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనాథ్, డీన్ శిరీష శ్రీనాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాణి రత్నం, ప్రధానోపాధ్యాయుడు సుబ్బయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగభూషణం కళాశాలలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

బద్వేలు, ఆగస్టు15 ప్రభాతవార్త :



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం బ్రిటీషు పాలనలో ప్రజలు అనేక అవస్థలు పడ్డారని, మహనీయుల త్యాగంతో స్వాతంత్ర్య ఫలాలు దక్కాయన్నారు. మహాత్మగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ లాంటి స్వాతంత్ర్య సమరయోధులత్యాగఫలితమే ఈ స్వాతంత్ర్యమని ప్రతి పౌరుడు వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ దేశంపై అభిమానంతో బాధ్యతగావ్యవహరించాలని విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతి క కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల పరిపాలనాధికారి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయిక్రిష్ణ ఆధ్వర్యంలో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవవేడుకలను చేపట్టారు. వీరితోపాటు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ , అధ్యాపక,ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ

ముద్దనూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:




ముద్దనూరు అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మైనుద్దీన్‌కు గురువారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంధర్భంగా కడప జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనార్టీ వాఖ మంత్రి ఫరూక్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ హర్శవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐను అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ముద్దనూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:



ముద్దనూరు ఆప్డేట్ పోలీస్ స్టేషన్ నందు గురువారం నాడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంధర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవం వందనం చేశారు. అనంతరం సీఐ దస్తగిరి మాట్లాడుతూ ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మనము జరుపుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మార్వో

ముద్దనూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:



ముద్దనూరు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నాడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రమా కుమారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సంధర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మహాత్మాగాంధి శాంతి, అహింస, సత్యాగ్రహం మార్గంలోనే మనకు స్వాతంత్ర్యాన్ని సాధించారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సువర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఎంపీడీఓ

ముద్దనూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:



ముద్దనూరు మండల అభివృద్ధి కార్యాలయం నందు గురువారం నాడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్భంగా మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళేశ్వర్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సర్దాయ్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, జవహర్ లాల్ నెహ్రూ, బాల గంగాధర్ తిలక్ బ్రిటీష్ వారితో పోరాడి ఎందరో ప్రాణత్యాగాలతో ఈ రోజు మనకు స్వాతంత్ర్యం వచ్చిందని వారు గుర్తు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఉప మండల అధ్యక్షురాలు రేణుకా పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేద్దాం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:



78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ప్రొద్దుటూరు డివిజన్ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గాంధీ రోడ్డులో గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించి అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి టీబీ రోడ్డులో సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి నివాళులు అర్పించి అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ హైస్కూల్ మైనానంలో ఎగ్జిబిషన్ మైదానంలో జాతీయ జెండాకు వందనం చేశారు. ఎలక్షన్ ద్యూటిలో పాల్గొన్న మాజీ సైనికులకు పోలీసు ప్రశంసాపత్రములు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి మాట్లాడుతూ మనము ఈ రోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నాము అంటే స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ప్రతిఫలం అని అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలకు వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషి చేయాలని, వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో ఆ కలలను మనమందరం సహకారం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ సంఘం ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేల్ల బాల వీరారెడ్డి, ట్రెజరర్ సాంబ శివారెడ్డి, అడ్వైజర్లు ఎల్లయ్య, సభ్యులు దస్తగిరి, సుబ్బారెడ్డి, మోహన్, హుస్సేన్ వల్లి, శివారెడ్డి, మాజీ సైనికులు, వీరనారీమణులు పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 15,




ప్రభాతవార్త: స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ తరుణ్ ఇంద్ర శేఖర్‌లు జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే ఈరోజు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో మనం జీవిస్తున్నాం కావున వారి స్ఫూర్తితో దేశాన్ని ప్రగతి పథంలో పయనింపజేయాలని అందుకు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విద్యనభ్యసించి, తమ బాధ్యతలు చక్కగా నిర్వహించి దేశాభివృద్ధికి తోడ్పడవలెనని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్.వెంకటేశ్వర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ సుబ్బరాయుడు, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టిడిపి పాలనలో గ్రామ పంచాయతీలకు మహర్ధశ

ప్రొద్దుటూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పాలనలోనే గ్రామ పంచాయతీలకు మహర్ధశ పట్టనుందని కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా వారికి కొబ్బరి నూనె, స్నానపు సబ్బులు, రిటర్న్ సబ్బులు, హ్యాండ్ బ్లౌజులు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లి పంచాయతీ అభివృద్ధి బాట పట్టనుందని తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు, యువనేత కొనిరెడ్డి హర్శవర్ధన్ రెడ్డి మరియు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## పాత ఆటోనగర్‌లో మౌళిక వసతులు కల్పించాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:



ఖాదర్‌బాద్‌లోని పాత ఆటోనగర్‌లోని మౌళిక సమస్యలను గుర్తించి రోడ్లు, కాలువలు తదితర మౌళిక వసతులను సమకూర్చాలని పాత ఆటోనగర్ అసోసియేషన్ సభ్యులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఆటోనగర్ అసోసియేషన్ కార్యాలయాన్ని సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్‌లు ఆగస్టు 15సంధర్భంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆటోనగర్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ 1000మంది కార్మికులు ఉన్న ఆటోనగర్ ఏర్పడి సుదీర్ఘకాలం అయినప్పటికి రోడ్లు, కాలువలు వంటి మౌళిక వసతులు ఏ మాత్రం మెరుగుపడలేదని ఏ ప్రభుత్వాలు వచ్చినప్పటికి తమ సమస్యలు పరిష్కరించలేదని, ఇప్పుడైనా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, సర్పంచ్ శివచంద్రారెడ్డి తదితరులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించటానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వారు కోరారు. ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగల్ అజ్మీత్ బేగ్, కార్యదర్శి షేక్ హుస్సేన్‌బాష, ట్రెజరర్ జనార్ధన గుప్తా, ఉపాధ్యక్షులు షేక్ అతావుల్లా, షేక్ అల్లాబకాష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు వైసీపీ కార్యాలయం నందు గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పాతకోట బంగారురెడ్డి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ టంగుటూరి మారుతీ ప్రసాద్, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, షేక్ జీలాన్, సత్యం, అనిల్, సుబ్బారెడ్డి, పాతకోట వంశీధర్ రెడ్డి, పల్లా రమాదేవి, గంజికుంట రామసుబ్బమ్మ, కొత్తపల్లి వార్డు మెంబర్ లక్ష్మినారాయణ రెడ్డి, పలువురు మాజీ డైరెక్టర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దువ్వూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:



దువ్వూరులోని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అలాగే వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, పంచాయతీ, గ్రామ సచివాలయాల నందు గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీడీఓ శివప్రసాద్, అలాగే తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మధురవాణి, పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐ వినోద్‌కుమార్, అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ చంద్రాయుడు, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సంధర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులను గురించి వివరించారు. గ్రామాలలో ఆయా సర్పంచులు, పంచాయతీ కార్యలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి, ఏపీఓ వసంతకుమార్, డిప్యూటి తహసీల్దార్ ఆలీఖాన్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని మాసనపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించారు. వీరికి స్వతంత్ర్య దినోత్సవం సంధర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు, అవార్డులను అందజేశారు. మాసనపల్లె హైస్కూల్‌కు చెందిన సంజనారెడ్డి, హేమలత, క్యావశ్రీలకు ఈ అవార్డులు లభించాయి. అలాగే వీరికి అవార్డులు వచ్చేందుకు శిక్షణ ఇచ్చిన వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌ను గ్రామస్థులు, పాఠశాల కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎస్.ప్రభాకర్ రెడ్డి అభినందించారు. అలాగే దువ్వూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న బయన్నకు వైద్య సేవలు సక్రమంగా అందజేసినందుకు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డును అందజేశారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఖాజీపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:



ఖాజీపేట మండలంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగావిద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండ రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓకార్యాలయంలో ఎంపీపీ సిద్దిక్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ నాగరాజు, మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ సరస్వతి మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. ప్రాణాలర్పించిన మహనీయులకుదేశం రుణపడి ఉంటుందని చెప్పారు. ఈ రోజు దేశ ప్రజలంతా స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే ఆరోజు ఎంతో మంది దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు. దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన నాయకులను ఎన్నటికి మరువరాదని ముఖ్యంగా యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ గీతాల పాటల పోటీలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:




78వ స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా జాతీయ గీతాల పోటి ప్రొద్దుటూరులో స్థానిక ఎద్దుల వెంకటసుబ్బమ్మ బాలికల పాఠశాలలో జాతీయ గీతాల పాటలు పోటీలు ప్రొద్దుటూరు ఇన్నర్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలైన బాలికలకు ఇన్నర్ వీల్ క్లబ్ వారు బహుమతులు అందజేశారు. పాటల పోటీలో పాల్గొన్న అందరికి బహుమతులు అందజేశారు. అలాగే స్కూల్ పిల్లలు మరియు టీచర్లు ఇన్నర్ వీల్ క్లబ్ మెంబర్స్ అందరూ కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ భారతి, సెక్రటరీ ప్రీతి, ఉషారాణి, మనిషయన, అనురాధ, సరస్వతి, హారిక, సునంద, మణికృప, స్కూల్ హెడ్మాష్టర్ మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనాథ వృద్దులకు వస్త్రదానం చేసిన పద్మావతి హాస్పిటల్

బద్వేలు అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :

పట్టనంలోని తెలుగుగంగ కాలనీలో ఉండే అనంద నిలయం నిరాశ్రయులవసతిగృహంలోని అనాథవృద్దులకు 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పద్మావతి హాస్పిటల్ పెద్దిరెడ్డిసతీష్‌రెడ్డి పలువురు వృద్దులకు చీరలు, పంచెలు, బట్టల వితరణ కార్యక్రమాన్ని వితరణ చేసి అనంతరం వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజులలో అనాథ వృద్దులకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందుకు పాటుపడిన స్వాతంత్ర్య సమరయోధులత్యాగాలను గుర్తు చేసుకోవాల్సినం అవసరం ఉందన్నారు.

